


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 108 పేజీలు : 8 వెల : రూ.2/- శుక్రవారం 15 మే 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ

● వారానికి ఓ సారి వెహికిల్ హాలిడే ప్రతిపాదన ● వర్క్‌ఫ్రమ్‌పైనా సమావేశంలో సుదీర్ఘ చర్చ ● మంత్రులు సైకిళ్లపై సచివాలాయానికి రావాలని సూచన ● ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయం



**అమరావతి,మన జనప్రగతి మే 14:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన పొదుపు చర్యలపై ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించారు. ఏపీలో ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోంపై చర్చించినట్లు సమాచారం. సూర్యఘర్, పీఎం కుసుంను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దేశాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కాన్వాయ్‌ల తగ్గింపుతో సరిపోదని.. మరిన్ని పొదుపు చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజలకు ముందుగా అవగాహన కల్పిద్దామని తెలిపారు. వారానికి ఒక రోజు నో వెహికల్ డే పాటిద్దామని పిలుపునిచ్చారు. కొన్ని రోజులు మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని సూచించారు. అవసరమైతే సెక్రటేరియట్‌కి సైకిల్ మీద రావాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షోభ నిర్వహణ అందరికీ రావాలని సూచించారు. సంక్షోభాన్ని మేనేజ్ చేయడం అందరు తెలుసుకోవాలని సూచించారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులకు బాధ్యత మిగతా2లో...

## కేరళ సీఎంగా వీడీ సతీశన్..

● ఎట్టకేలకు ప్రకటించిన కాంగ్రెస్ ● 10 రోజుల ఉత్కంఠకు తెర

● 18న ప్రమాణ స్వీకారం ● వేణుగోపాల్ వర్గం అసంతృప్తి



**న్యూఢిల్లీ,మన జనప్రగతి మే 14:**కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ, ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సతీశన్ ఎంపికను ఏఐసీసీ కేరళ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, రాష్ట్రం కోసం పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సతీశన్ ఈ నెల 18న మిగతా2లో...

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీాల్లో వర్షాలు

- 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం



**విశాఖపట్నం,మన జనప్రగతి మే 14:** నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మిగతా2లో...

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన




## ఆర్టీటీ ఓ సంస్థ కాదు.. సేవా వ్యవస్థ

- ఆర్డీటీ ద్వారా అద్భుతమైన సేవా కార్యక్రమాలు: మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్య



**శ్రీ సత్యసాయి జిల్లా,మన జనప్రగతి మే 14:** ఆర్డీటీ ఓ సంస్థ కాదని.. గొప్ప సేవా వ్యవస్థ అని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆర్డీటీ ద్వారా అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో తాను ఆర్డీటీ సేవలు చూశానని.. ఇక్కడ అందుతున్న సేవలు తనను బాగా కదిలించాయని చెప్పుకొచ్చారు. గురువారం ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిని మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. తాను చేపట్టిన పాదయాత్ర అనంతపురం మిగతా2లో...



## స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

- విస్తృతస్థాయిలో పార్టీ నేతల సమీక్షలు
- నేడు సాధక్‌లతో పవన్ కళ్యాణ్ భేటీ


**విజయవాడ,మన జనప్రగతి మే 14:** ఆంధప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయంగా కీలకంగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరగబోయే ఈ ఎన్నికల్లో కూటమి పార్టీల బలం మరోసారి చాటనుంది. ప్రత్యేకంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రాజకీయ ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు ఇప్పటికే వ్యూహరచన ప్రారంభించాయి. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీ వార్డుల పునర్విభజన, రాజకీయ పరిస్థితులపై విస్తృత స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తోంది. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మిగతా2లో...

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

- కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు



**హైదరాబాద్,మన జనప్రగతి మే 14:**మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం మిగతా2లో...



## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**హైదరాబాద్,మన జనప్రగతి మే 14:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్?పై హైదరాబాద్?లోని పేట్ బషీర్?బాద్? పోలీస్ స్టేషన్?లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్?పై విచారణ జరగగా.. భగీరథ్ తరుఫున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్? పిటిషన్?పై శుక్రవారం (మే 15) విచారణ మిగతా2లో...

## పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ల లక్ష్యం

- పురపాలక శాఖ మంత్రి నారాయణ



**విజయవాడ,మన జనప్రగతి మే 14:**పేదలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం' అని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత కోరినా అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ల నిర్వహణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. కృష్ణలంక, రాణిగారితోటలోని అన్న క్యాంటీన్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి మిగతా2లో...

## తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు



**హైదరాబాద్,మన జనప్రగతి మే 14:**రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో తాగునీటి పంపకాలపై కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలపై సమాలోచనలు చేసిన కెఆర్ఎంబి త్రిసభ్య కమిటీ ప్రస్తుత జలాశయాల్లో ఉన్న నిల్వలను, రెండు రాష్ట్రాల అవసరాలు, ఇప్పటికే జరిగిన వినియోగం మిగతా2లో...

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
15 -05-2026

# పొదుపు మంత్రంపై కేబినేట్‌లో చర్చ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని తెలిపారు. దేశాన్ని మనం కాపాడుకోవాలని చెప్పారు. అందరం కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని అన్నారు. ఇంకా ఇతర పొదుపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాడే వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. మంత్రులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు లేదా.. ఈవీ, సైకిల్ వినియోగించాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనల్లోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని నిర్ణయం తీసుకున్నారు. అధిక సంఖ్యలో సమావేశాలు వర్చువల్‌గా నిర్వహించాలని తెలిపారు. ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. పొదుపు చర్యలని మనం ఒకేసారి ప్రజలకు చెబితే ఇబ్బంది పడతారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. నిదానంగా వెళ్దామని పవన్ కల్యాణ్ సూచించారు. రెండు రోజుల పాటు మనం ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని సీఎం అన్నారు. అలానే చేద్దామని మిగతా మంత్రులు చెప్పారు. వర్క్ ఫ్రం హోం, కార్ పూలింగ్ పాటించాలని సీఎం సూచించారు. ఆయా శాఖల్లో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కార్యదర్శులు నివేదిక ఇవ్వాలని కోరారు. ఒక కేబినెట్ సబ్‌కమిటీని నియమిస్తే బాగుంటుందని వివరించారు. ముందుగా ప్రజలకు అన్ని విషయాలు విడమర్చి చెబుదామని మంత్రులు ప్రస్తావించారు. ప్రజలకు అవగాహన కలిగించిన తర్వాత మనం ఒక నిర్ణయం తీసుకుందామని డిప్యూటీ సీఎం చెప్పారు. అలాగే చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు.కాగా, మంత్రివర్గ సమావేశానికి కార్యదర్శులు సమయానికి రాకపోవడంపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా సమావేశం ఉందని చెప్పిన రాకపోతే ఎలా అని సీరియస్ అయ్యారు. సీరియస్‌నెస్ లేకపోతే ఎలా అని మందలించారు. ఈ భేటీకి సమయానికి రానివాళ్ల పేర్లు రాసుకుని సీరియస్ యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాల కల్పనపై కీలక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు ఎయిర్‌పోర్ట్ పీపీపీ మోడ్‌లో అభివృద్ధిపై చర్చించారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఓ-హూఓఇలకు నిధుల సౌలభ్యానికి ప్రత్యేక టీంను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాగునీటి కాల్వల విస్తరణ, రోడ్లు, పరిశ్రమలకు మౌలిక సదుపాయాలపై మాట్లాడారు. శుద్ధ ఇంధనం, ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, భారీ సోలార్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చారు. పంప్డ్ స్టోరేజీ, బయో గ్యాస్ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. శుద్ధ ఇంధనం రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అగ్రిగోల్డ్ కేసులపై ప్రత్యేక బృందాన్ని నియమించాలని మంత్రిమండలి సమావేశంలో నిర్ణయించారు.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.

# ఆర్డీటీ ఓ సంస్థ కాదు..సేవా వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

దాటినా అనేకసార్లు ఆర్డీటీ గురించి తెలుసుకున్నానని తెలిపారు. గతంలో అనేక ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ డెరెక్టర్ మాంచో ఫెర్రర్‌తో చాలాసార్లు మాట్లాడి ఫాలో ఆప్ చేశామని మంత్రి లోకేశ్ తెలిపారు. అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తోండటంతో తాను మద్దతు ఇచ్చానని అన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇలాంటి సంస్థలు, ప్రజల కష్టాలు తెలుసుకోవడం కోసమే తాను పాదయాత్ర చేశానని ప్రస్తావించారు. ఆర్డీటీ సంస్థకు సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆర్డీటీకి అందరూ అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. కష్టకాలంలో ఓర్పు, సహనంతో సేవలు చేస్తూ వచ్చిన మాంచోకి ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీటీ సేవలు రాయలసీమకే కాదని.. ఏపీకి విస్తరించాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రేమతో సేవ చేయడం మాంచో కుటుంబం ఆశయమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందు బత్తలపల్లిలో మంత్రి నారా లోకేశ్‌కు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఘనస్వాగతం పలికారు. పెద్దఎత్తున స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు లోకేశ్‌ను చూడటానికి తరలివచ్చారు. మంత్రి నారా లోకేశ్ రాకను పురస్కరించుకొని పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు బాణాసంచా కాల్చారు. బత్తలపల్లి సెంటర్ నుంచి టీడీపీ శ్రేణులతో కలిసి లోకేశ్ భారీ ర్యాలీ తీశారు. అందరికీ అభివాదం చేస్తూ లోకేశ్ ముందుకు సాగారు.

# స్థానిక ఎన్నికలపై జనసేన కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల వారీ నివేదికలు సమర్పించడం, కూటమి వ్యూహాలపై చర్చించడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధక్‌లతో పవన్ కల్యాణ్ సమావేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ దృష్టి సారించింది. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వార్డులు, డివిజన్ల పునర్విభజన అంశంపై కీలక సమావేశం నిర్వహించింది. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ భేటీకి పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన రాజకీయ పరిస్థితులు, వార్డుల పునర్విభజన, కూటమి వ్యూహాలపై సమగ్ర చర్చ జరిగింది. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనల మేరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ప్రత్యేక కమిటీలను నియమించారు. ఈ కమిటీలు ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాల వారీగా స్థానిక సంస్థల రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేశాయి. కమిటీ సభ్యులు ఆయా జిల్లాల్లోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో పర్యటించి స్థానిక రాజకీయ పరిస్థితులను పరిశీలించారు. ప్రత్యేకంగా కూటమి బలాబలాలు, వార్డుల పునర్విభజన ప్రభావం, స్థానిక నాయకత్వ పరిస్థితులు, ఓటర్ల ధోరణి, ఎన్నికల వ్యూహాలు వంటి అంశాలపై అధ్యయనం చేసి నివేదికలు సిద్ధం చేశారు. ఈ నివేదికలను నాదెండ్ల మనోహర్‌కు కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సమావేశంలో కూటమి స్ఫూర్తిని కొనసాగిస్తూ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది. తెలుగుదేశం జనసేన, బీజేపీ కూటమి స్థానిక స్థాయిలో కూడా సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల్లోకి వెళ్లే విధానం, స్థానిక నాయకుల సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, కమిటీలు సమర్పించిన నివేదికలను నాదెండ్ల మనోహర్.. పవన్ కల్యాణ్‌కు అందజేయనున్నారు. ఆ నివేదికల ఆధారంగా స్థానిక ఎన్నికలపై జనసేన తుది వ్యూహాన్ని రూపొందించే అవకాశం ఉంది. ఇక జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పనిచేసిన సాధక్‌లతో పవన్ కల్యాణ్ శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. 300కు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన సాధక్‌లను పార్టీ హైకమాండ్ ప్రత్యేకంగా గుర్తించి ఈ సమావేశానికి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొననున్నారు. ఇటీవల జనసేన చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు కార్యకర్తలు విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు సమాచారం. ఈ క్రమంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన సాధక్‌లను ప్రోత్సహించేందుకు పవన్ కల్యాణ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. రూ.5 చెల్లించి టోకెన్ తీసుకున్న మంత్రి.. అందరితో కలిసి భోజనం చేశారు. ఆయనతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర ఉన్నారు. అనంతరం క్యాంటీన్లలో ప్లేట్లు శుభ్రపరిచే విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత, మినరల్ వాటర్, కూలర్లు, దోమతెరలు, ప్రత్యేక పార్కింగ్ వంటి సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలను నేరుగా అడిగి ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'అన్న క్యాంటీన్లలో పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. వారానికి ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు స్వయంగా భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్తగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 లక్షల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

## - అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,మన జనప్రగతి మే 14:** 2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు. గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయీ సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల పోటీపడ్డారు. ఈ సందర్భంగా సతీశన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంలో ఏఐసీసీ యత్నాలను సమన్వయం చేసి పార్టీ కార్యకలాపాలన్నింటికీ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేశ్ చెన్నితలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయంలో పోషించిన పాత్రను ప్రస్తుతిస్తూ ఆయన నా నాయకుడు కూడా అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని సాధించడంలో సహాయపడిన లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలకు, యూడీఎఫ్ సంకీర్ణ భాగస్వాములకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నాయకుడిని సీఎంగా ప్రకటించకపోవడంపై కేసీ వేణుగోపాల్ వర్గీయులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాదాపు 40 నిమిషాలపాటు సమావేశమైన మరుసటి రోజు కేరళ ముఖ్యమంత్రి ప్రకటన వెలువడింది. పార్టీ అధిష్టాన వర్గం చర్చలు పూర్తి చేసినట్లు బుధవారం కాంగ్రెస్ ప్రకటించింది. మే 4న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 140 స్థానాలకు గాను 102 స్థానాలను కైవసం చేసుకున్నప్పటి నుంచి కేరళ తదుపరి ముఖ్యమంత్రిపై నిర్ణయం పెండింగ్‌లో ఉంది. పార్టీ పరిశీలకులు మాకెన్, వాస్నిక్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలసి వారి అభిప్రాయాలను సేకరించిన తర్వాత కూడా రోజుల తరబడి అనిశ్చితి కొనసాగడంతో పార్టీ కేంద్ర నాయకత్వం విస్తృత సంప్రదింపులు జరిపింది.పార్టీ నాయకత్వం ఆ పదవికి పోటీపడుతున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులతోపాటు కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కూడా చర్చలు జరిపింది. సతీశన్, వేణుగోపాల్, చెన్నితలకు మద్దతు ఇచ్చే వర్గాల మధ్య అంతర్గత పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ విజయం మరుగున పడింది. ముఖ్యమంత్రి పేరును ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం పార్టీ కార్యకర్తలతోపాటు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలలో కూడా ఆందోళన రేకెత్తించింది.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,మన జనప్రగతి మే 14:** దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా-నగర్ హవేలి- దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

# తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులను ఖరారు చేసింది. మిగిలిన వేసవి కాలానికి సంబంధించి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగునీటి విడుదలపై ప్రధానంగా చర్చించింది. తాజాగా నీటి కేటాయింపులపై కృష్ణా యాజమాన్య బోర్డు తెలుగు రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు 15వ తేదీ వరకు కేటాయింపులు జరపాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.మొత్తం కేటాయింపులు 31 టిఎంసీలు కాగా, తెలంగాణకు నాగార్జునసాగర్ నుంచి 16 టిఎంసీలు, శ్రీశైలం నుంచి 4.5 టిఎంసీలు కలిపి మొత్తం 21 టిఎంసీలు, ఎపికి సాగర్ నుంచి 10 టిఎంసీల నీటిని విడుదల చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రస్తుతం వేసవి తీవ్రతను పరిగణలోకి తీసుకున్న బోర్డు ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడాలని, సాగునీటికి మళ్లించకూడదని కెఆర్ఎంబి సూచించింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో 810 అడుగుల వరకు అందుబాటులో ఉన్న నీటిని తెలంగాణ వాడుకోవచ్చని కెఆర్ఎంబి పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాల కోసం ఈ నీటిని కేటాయించాలని కెఆర్ఎంబిని గతంలో కోరింది.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్?పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది.నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

# కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# పర్యాటక రంగంలో భారత్ - అమెరికా బంధం

**అమరావతి,మన జనప్రగతి మే 14:** పర్యాటక రంగంలో భారత్ - అమెరికా బంధం బలోపేతమవుతోందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌తో 'యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ గురువారం జరిగింది. రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు కురిపించింది. అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళ్తామని వెల్లడించారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే పక్రియలో ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్ - అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేశ్‌కి ప్రత్యేక పుస్తకం అందజేశారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
15 -05-2026

# దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 14:-**దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్సీ కమిషన్ చైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలన్నింటినీ పక్కాగా అమలు అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈరోజు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అట్రాసిటీ కేసులు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాల్లో ప్రస్తుతం 113 పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి సత్వర పరిష్కారం కోసం సమావేశం నిర్వహించి వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దళితులు ఆత్మగౌరవంతో బతికేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ రైట్స్ సమావేశాలు నిరంతరం జరగాలని, చైతన్యవంతమైన సమాజం ద్వారానే అట్రాసిటీలను నిరోధించగలమని చైర్మన్ వివరించారు.సమావేశంలో ఎస్సీ కమిషన్ సెక్రెటరీ చిన్న రాముడు, కర్నూలు ఇంచార్జి ఆర్డీఓ అనురాధ, ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం రావడ, బిక్షం మేకల, పాకనాటి గౌతమ్ రాజ్, రామాంజినమ్మ, డి వి ఎం సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా....





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 14:-** రాష్ట్రంలో ఉండే న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు,స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సత్తు అంకయ్య అన్నారు. గురువారం కర్నూల్ బార్ అసోసియేషన్ లో ఉండే న్యాయవాదులను ఆయన గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. చంద్రుడు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి.మహేశ్వర్ రెడ్డి, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సింగరాజు లక్ష్మణ్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ శివప్రసాద్ గుప్తా, మాజీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ఖుద్రతుల్లా ఖాద్రీ, మహమ్మద్ రఫీ, యనమల శ్రీనివాసులు, చంద్రపాల్ చిన్నయ్య, మేకల ప్రసాద్ మేకల రవి, రవికుమార్, మహేష్, జగదీష్, రాజేంద్ర, న్యాయవాదులు సత్తు అంకయ్యకు శాలువా పూల తో సన్మానించారు.

# సేనాని కోసం ప్రోటోకాల్ పక్కనపెట్టిన మోడీ

## నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలియజేసిన జనసేనపార్టీనాయకులు



**వేంపల్లె మన జనప్రగతి మే 14:** పవణ్ కళ్యాణ్ ఆ పేరే ఒక ప్రభంజనం సేనాని కోసం హైదరాబాదుకువచ్చితన ప్రోటోకాలను సైతం ప్రక్కన పెట్టిన మోడీకి జనసేనపార్టీ నాయకులుగోసుల ఆంజనేయులుకృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం మాట్లాడుతూఒకతుఫాన్ పవణ్ కళ్యాణ్ ఏపీలోనే కాదు దేశంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పవన్ కళ్యాణ్ కృషి చేశారు.అందువల్లే పవన్ కళ్యాణ్ అంటే నరేంద్ర మోడీకిఅంతఇష్టం అని అన్నారు. పవన్కళ్యాణ్ని పరామర్శించి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత తన కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు అని అన్నారు. తర్వాత అకిరా నందన్ తో మాట్లాడినీవు ఏమిచేస్తున్నావుఅని అడగగా అందుకు అతను నేను మార్షల్ ఆర్ట్స్ యాక్టింగ్ నేర్చుకుంటున్నాను అని అన్నారని మాట్లాడారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ సతీమణి అన్నాలెజినాతో రష్యాలో కొద్దిసేపు మాట్లా డారు అని అన్నారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ తో మాట్లాడుతూనీవుప్రజలకు చాలాముఖ్యం.నీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి అని మాట్లాడి నరేంద్ర మోడీ తిరుగు ప్రయాణమయ్యారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పెదబల్లి సుధీర్ రెడ్డి, పసుపులేటి శ్యామ్, దేవా,లక్ష్మణ్,నాగేంద్ర,మనోజ్ రెడ్డి, పట్టెము ఉదయ్, నితీష్ రెడ్డి, సొక్కం. మల్లికార్జున, నందా,ఇడుపులపాయ జయచంద్ర,థామస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న సంచార వైద్య సేవలతో ఆరోగ్య భద్రత

## ఉచిత పరీక్షలు,మందుల పంపిణీ.. క్యాన్సర్ ముందస్తు పరీక్షలపై అవగాహన




**తొండూరు మన జనప్రగతి మే 14:-**తొండూరు మండల పరిధిలోని సైదాపురం గ్రామంలో గురువారం ఉదయం చంద్రన్న సంచార వైద్య సేవలు (104) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గవాస్కర్ రెడ్డి హాజరై రోగులను పరీక్షించి అవసరమైన చికిత్సలు అందించారు. అలాగే వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న సంచార వైద్య సేవలను గ్రామీణ ప్రజలు విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించి వడదెబ్బ నుంచి రక్షణ పొందాలని తెలిపారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య వడదెబ్బ నివారణ చర్యలతో పాటు క్యాన్సర్ ముందస్తు పరీక్షల అవసరంపై అవగాహన కల్పించారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, త్వరితగతిన చికిత్స పొందడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త కేశమ్మ, 104 సిబ్బంది సూరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటు ను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 14:-** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులను ఆదేశించారు.జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన పురోగతిపై జాయింట్ కలెక్టర్, పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, నెడ్ క్యాప్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 40 పరిశ్రమలకు ఎంఓయూ అయ్యాయని, వీటిలో 11 పరిశ్రమలకు శంకుస్థాపనలు అయ్యాయన్నారు.మరో మూడు పరిశ్రమలు శంకుస్థాపనకు సిద్ధంగా ఉన్నాయని, ఈ పరిశ్రమలకు శంకుస్థాపన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మిగిలిన పరిశ్రమలకు కూడా శంకుస్థాపనలు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విండ్, సోలార్ ప్రాజెక్ట్ లకు సంబంధించి నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు పూర్తయ్యాయని, మరో ఏడు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయాల్సి ఉందని, వీటికి త్వరితగతిన శంకుస్థాపన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కోడుమూరు ఎంఎస్ ఎమ్ఈ కు త్వరితగతిన భూమిని కేటాయింపు చేయాలని జాయింట్ కలెక్టర్, డిఆర్వో లను ఆదేశించారు. మంత్రాలయం సందర్శనకు వచ్చే విఐపి ల కోసం పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేయాలని, అందుకు తగిన భూమిని సేకరించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. దూపాడు బేతంచెర్ల రైల్వే లైన్ ఏర్పాటు, ఓర్వకల్లు వద్ద మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పరిశ్రమల శాఖ జనరల్ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మరియు ఆదోని సబ్ కలెక్టర్ ఇంచార్జి మధుసూదన్ రెడ్డి,నెడ్ క్యాప్ అధికారి దేవేంద్ర పాల్గొన్నారు.

# విద్య ద్వారానే భవిష్యత్ తరాలను మార్చగలం విద్యార్థులు

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే, 14:-** ఆడపిల్లల విద్యకు తల్లిదండ్రులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య ద్వారానే కుటుంబాలతో పాటు భవిష్యత్ తరాల అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో లక్ష్యాల వైపు ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించి, శాలువాలతో సన్మానించి, మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణత శాతంలో బాలికలు బాలుర కంటే 11 శాతం ఎక్కువగా ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని తెలిపారు. అదే సమయంలో బాలురు కూడా మరింత కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తాను మొదట కర్నూలు జిల్లాకు పోస్టింగ్ వచ్చిన సమయంలో జిల్లాలో అక్షరాస్యత శాతం కేవలం 57 శాతమే ఉందని, అది చాలా తక్కువ స్థాయిలో ఉన్నదని గుర్తుచేశారు. జిల్లాలో ఏ పాఠశాలకు వెళ్లినా విద్యార్థులు, తల్లిదండ్రులకు ఒకటే విషయం చెబుతానని, "విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తి" అని పేర్కొన్నారు. విద్య ద్వారానే కుటుంబాలు, భవిష్యత్ తరాలు అభివృద్ధి చెందుతాయని, మంచి విద్య ఉంటేనే మంచి ఉద్యోగాలు, మంచి భవిష్యత్ లభిస్తాయని తెలిపారు ముఖ్యంగా కర్నూలు జిల్లాలో ఆడపిల్లల విద్యపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ చూపించాలని కోరారు. జిల్లాలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నప్పుడు కొంతమంది తల్లిదండ్రులు ఆడపిల్లలను పదో తరగతి వరకు మాత్రమే చదివించి, ఇంటర్మీడియట్‌ను నామమాత్రంగా పూర్తి చేయించి వివాహం చేయాలని భావిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఆడపిల్లలకు ఎంతవరకు చదివించగలరో అంతవరకు చదివించాలని, "పెళ్లి ఒక్కటే జీవిత లక్ష్యం కాదు" అని స్పష్టం చేశారు. మగ పిల్లలకైనా, ఆడపిల్లలకైనా సమాన హక్కులు ఉన్నాయని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలికల చదువు కొనసాగితే కుటుంబం మాత్రమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ బలాలు, బలహీనతలను తెలుసుకుని బలహీనమైన సబ్జెక్టులపై సాధన చేయాలని సూచి ంచారు. ఇష్టమైన సబ్జెక్టులో ప్రావీణ్యం సంపాదించి కెరీర్‌లో స్థిరపడాలని సూచించారు. ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసమే సూచనలు ఇస్తారని, పెద్దల అనుభవం జీవితానికి మార్గదర్శకమవుతుందని తెలిపారు. పెద్దల అనుభవం ఎక్కడా కొనలేమని, వారి మాటలను వినడం ద్వారా జీవితంలో ముందుకు వెళ్లవచ్చని పేర్కొన్నారు.అనంతరం జిల్లా టాపర్స్‌గా నిలిచిన 49 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల విద్యను ప్రాధాన్యతగా తీసుకుని ముఖ్యంగా ఆడపిల్లల చదువును కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, ఆదోని ఉప విద్యాశాఖాధికారి రాజేంద్ర ప్రసాద్, కర్నూలు ఉప విద్యాశాఖాధికారి శ్రీధర్ బాబు, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో లక్ష్యాలను అధిగమించాలి

## డ్రిప్ ఇరిగేషన్ విస్తరణతో పాటు ఉద్యాన సాగు, పండ్ల పంటలను ప్రోత్సహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి.




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 14:-**వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అన్నారు.గురువారం కలెక్టరేట్ లో వ్యవసాయ, ఉద్యాన, ఏపీఎంఐపీ శాఖ అధికారులతో సంబధిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీ ఎఫ్ఆర్‌లో రైతుల నమోదును మరింత పెంచాలని సూచించారు. రైతులు పూర్తి స్థాయిలో నమోదు చేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు పారదర్శకంగా మరియు సులభంగా అందుతాయని తెలిపారు. అలాగే ఏపీఎంఎస్ రైతు ఐడీల నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. రైతులు ఏపీఎంఎస్ ఐడి క్రియేట్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ నుంచి అందించే వివిధ పథకాలు, సబ్సిడీలు, సేవలు సులభంగా పొందగలరని తెలిపారు. జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న రైతులందరికీ త్వరితగతిన ఐడీలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎంఐపీ పథకము అమలు పై సమీక్ష నిర్వహిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 6,400 హెక్టార్ల లక్ష్యం ఉన్నప్పటికీ, దానిని అధిగమించి కనీసం 10 వేల హెక్టార్ల వరకు డ్రిప్ ఇరిగేషన్ విస్తరించేలా కృషి చేయాలని సూచించారు. సూక్ష్మ సాగునీటి విధానాల ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు దిగుబడులు కూడా మెరుగుపడతాయని తెలిపారు. జిల్లాలో ఉద్యాన సాగును మరింత ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా రెండు లేదా మూడు రకాల పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా పండ్ల తోటల సాగును పెంచేందుకు ఉద్యాన శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం ఐ డి హెచ్ పథకం కింద కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, రిటైల్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు పండించిన ఉత్పత్తులకు నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడితే వారికి మంచి ధరలు లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధికి అధికారులు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. జెడి అగ్రికల్చర్ వరలక్ష్మి , ఏడి హార్టికల్చర్ రాజా కృష్ణారెడ్డి , ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్,సిపిఓ భారతి పాల్గొన్నారు.

# వెంకట్రాంరెడ్డి వెంకట్రామిరెడ్డి ధశదిన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రమేష్ కుమార్ రెడ్డి మోహన్ రెడ్డి



**అన్నమయ్య స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 14:-** మండలంలోని కోణంపేటకు చెందిన వైయస్సార్సీపి నాయకుడు వెంకట్రాంరెడ్డి దశదిన్ కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రామాపురం జడ్పిటిసి వెంకటరమణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాల్లాడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి,రామాపురం వైయస్సార్సీపి నాయకులు సూరం వెంకటసుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి,చెన్నారెడ్డి లు హాజరై వెంకట్రాంరెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.వారితో వైస్సార్సీపీ నాయకులు ఎంపీటీసీ జగన్మోహన్ రెడ్డి,సిద్ధారెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆనంద విజయకుమార్, కాలాడి వినయ్ కుమార్ రెడ్డి,సభాపతి నాయుడు, రామయ్య నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**పత్తికొండ మన జన ప్రగతి మే 14:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు విరుపాక్షి నూతన గృహప్రవేశ ఆహ్వాన కార్యక్రమంలో లిపత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకి గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, జిల్లా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం గ్రామ ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే , ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
15 -05-2026

## డ్రోన్ కెమెరాల నిఘా నీడలో పెండ్లిమర్రి



**పెండ్లిమర్రి మన జనప్రగతి మే 14:–** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాల వినియోగంతో పెండ్లిమర్రి మండల పరిధిలో అసాంఘిక శక్తుల కదలికలపై మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యక్తులపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ ఈ–చలానాలు విధించబడతాయి. ప్రజల భద్రత దృష్ట్యా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించబడుతుంది. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని పెండ్లిమర్రి ఎస్.ఐ తులసి నాగ ప్రసాద్ కోరారు.

## ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన ఓబులేసుకు శుభాకాంక్షలు



**దేవనకొండ మన జనప్రగతి మే 14:–**పత్తికొండ రెవిన్యూ డివిజన్ అధికారిగా (ఆర్డీఓ) ఓబులేసు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవనకొండ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మండల అధ్యక్షుడు కప్పట్రల్లా రామచంద్ర నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మల్లయ్య, కాకర్ల శాంతి కుమార్, టీడీపీ యువత నాయకులు తదితరులు ఓబులేసును కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా, న్యాయంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఉద్దేహాల్ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన




**బొమ్మనహల్ మన జనప్రగతి మే 14:–** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని బీసీ కాలనీలో ప్రజలకు (ఓఆర్ఎస్ & జింక్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదృత అతిసారం, వాంతులు,విరేచనాలు వచ్చినప్పుడు వెంటనే ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం,మరియు 14 రోజుల పాటు జింక్ మాత్రలు వాడడం వల్ల శరీరంలో నీరసం తగ్గి శక్తి పెరుగుతుందని ప్రజలకు వివరించారు.అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య భద్రత, శుభ్రమైన నీరు వినియోగం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ నాగమణి,ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్,ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీట్-2026 పేపర్ లీకేజీ... కేంద్ర మంత్రి రాజీనామాకు ఏఐఎస్ఎఫ్ డిమాండ్



**ఉరవకొండ, మన జన ప్రగతి మే 14:–**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్–2026 ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గళమెత్తింది. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసింది.విద్యాశాఖ మంత్రి వెంటనే తప్పుకోవాలిఈ పరీక్షా పత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గు పర్తి చందు డిమాండ్ చేశారు. గురువారం ఉరవకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంతో కష్టపడి చదివే లక్షలాది మంది విద్యార్థుల నమ్మకాన్ని ప్రభుత్వం వమ్ము చేసిందని విమర్శించారు.ప్రతి ఏటా పరీక్షల నిర్వహణలో లోపాలు తలెత్తుతున్నా, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైంది.విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, పరీక్షా వ్యవస్థపై మళ్లీ విశ్వాసం కల్పించేలా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఏఐఎస్ఎఫ్ స్పష్టం చేసింది.

## మే 21 నుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు



**మదనపల్లి, మే 14 (మన జనప్రగతి):** రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 21 నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.కలెక్టరేట్లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మొత్తం 15,957 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు.విద్యార్థులను ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రాల్లోకి అనుమతించబోమని, సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధమని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.పరీక్షల సమయంలో ఆర్టీసీ బస్సులు నడపడం, కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, జిరాక్స్ షాపులు మూసివేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యల కోసం 9866112750 నంబర్తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## పరిశుభ్రత మనందరి బాధ్యత: ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి మే 14:–** మన ఇంటితో పాటు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిడి నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అన్నారు. గురువారం ఉదయం నగర పాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్, అక్కరాంపల్లి నలంద స్కూల్, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. నగరంలో పరిశుభ్రత పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు నగరంలోని ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారని దీని పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వలన అపరిశుభ్రత ఎక్కువవుతోందని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సర్వేయర్ కోటేశ్వరరావు, టీపీఓ వంశీ, స్వర్ణ వార్డు కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## కువైట్లో టీడీపీ మినీ మహానాడు జోష్

- నాయకులకు విమానాశ్రయంలో ఘన స్వాగతం
- ప్రవాస తెలుగు ప్రజల సందడి



**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి మే 14:–** కువైట్లో నిర్వహించనున్న మినీ మహానాడు2026, స్వర్గీయ ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలకు హాజరుకానున్న టీడీపీ ప్రముఖులకు కువైట్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సమైక్య తెలుగు వేదిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, బొకేలు అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించారు.ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, ఎస్.ఏ.పి చైర్మన్ రవి నాయుడు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు, సుండుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు, భరత్ కుమార్ కువైట్కు చేరుకున్నారు. వారి రాకతో అక్కడి టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.కువైట్లోని తెలుగు సంఘాలు, టీడీపీ అభిమానులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి తరలివచ్చి నాయకులకు ఘన స్వాగతం పలికారు. వెంకట్ కోడూరి, కంచన రెడ్డిశేఖర్, ఉదయ్ ప్రకాష్, దివాకర్, ముస్తాక్ ఖాన్, రెడ్డయ్య చౌదరి, బాలారెడ్డయ్య, బాబు మాలేపాటి, దేవి చౌదరి, మురళి దుగ్గినేని, మస్తాన్, పృథ్వీరాజ్, ఖాదురున్, వేణు రాజు, సలీం భాషా, నాగేంద్ర, మొహద్, భాషా తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేకంగా సుగవాసి ప్రసాద్ బాబుకు ప్రవాస తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలకడం విశేషంగా నిలిచింది.ఈరోజే మినీ మహానాడుకువైట్లోని అబ్బాసియా ఇండియన్ సెంట్రల్ స్కూల్లో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మినీ మహానాడు కార్యక్రమం జరగనుంది. తెలుగు ప్రజలు భారీగా తరలిరావాలని సుగవాసి ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు.

## ఘనంగా పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన జనసేన ఇంచార్జి గౌతమ్ కుమార్



**ఉరవకొండ మన జనప్రగతి మే 14:–** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌతమ్ కుమార్ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పయ్యావుల కేశవ్ ధైర్యం, త్యాగం మరియు నిబద్ధతలకు నిలువెత్తు రూపమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న చొరవ, నిరంతర పోరాటం ప్రజల హృదయాల్లో ఆయనకు సుస్థిర స్థానాన్ని కల్పించాయని పేర్కొన్నారు.మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి కేశవ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిరంతరం ప్రజా సేవలో కొనసాగాలని గౌతమ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేశవ్కు శుభాకాంక్షలు అందజేశారు.

## నాగలాపురంలో రూ.1.57 కోట్లతో జల సంరక్షణ పనులు



**తిరుపతి, మన జనప్రగతి మే 14;–** నాగలాపురం మండలంలో జలధారజలహారతి కార్యక్రమం కింద రూ. 1.57 కోట్ల వ్యయంతో 68 జల సంరక్షణ పనులు చేపడుతున్నారు. ఈ పనుల ద్వారా మండలంలోని 3,612 ఎకరాలకు సాగునీటి లబ్ధి చేకూరనుంది.ఫీడర్ కాలువలు, ఫీల్డ్ కాలువల పునరుద్ధరణ, చెక్డ్యాంలు, చెరువులు, నీటి కుంటల్లో పూడికతీత పనులు నిర్వహించనున్నారు. వెంబాకం, కొట్టాకాడు, నాగలాపురం, రాజులకండ్రిగ, సదాశివ శంకరాపురం పంచాయితీల రైతులకు ప్రయోజనం కలగనుంది.రాజులకండ్రిగ పంచాయితీలో కాలువ పూడికతీత పనులు ఉపాధి హామీ కింద కొనసాగుతున్నాయి. ఈ పనుల ద్వారా 250 ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు 35 బోర్లు, 10 బావుల్లో భూగర్భ జలాలు పెరుగనున్నాయి. రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, మామిడి, వరి పంటలకు నీటి లభ్యత మెరుగుపడనుంది.ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ గ్రామాల్లోనే ఉపాధి లభిస్తోందని, నీటి సమస్య తగ్గి వ్యవసాయానికి మేలు జరుగుతోందని తెలిపారు.

## అనారోగ్యంతో మరణించిన హోమ్ గార్డు కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం

- అందచేసిన జిల్లా ఎస్.పి శ షెల్కే నచికేత్ విశ్వనాథ్



**కడప మన జనప్రగతి మే 14:–** ప్రొద్దుటూరు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో హోమ్ గార్డు గా విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మరణించిన ఎ. నాగభూషణం (ఎ+ 2037) కుటుంబానికి జిల్లా ఎస్.పి రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. హోంగార్డ్ నాగభూషణం సతీమణి ఎ. వెంకటలక్ష్మికి జిల్లా ఎస్.పి పోలీస్ వితరణ నిధి నుండి ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి దివంగత హోంగార్డు కుటుంబ యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏ.ఓ జి.సుజాత,బి. సూపరింటెండెంట్ సురేష్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి


- రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి మే 14:–**గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్,మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి అబ్జర్వర్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.గురువారం అయన అన్నమయ్య జిల్లా పరిధిలోని కె.వి పల్లి మండలం మారెళ్ళ గ్రామ కస్పాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి గ్రామ సమస్యలపై అరా తీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు కార్యకర్తల సంక్షేమంతో పాటు గ్రామ సేవల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలతో పాటు యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా సూపర్ సిక్స్ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ,రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళు తున్నారని కొనియాడారు.ఇప్పటికే లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ఐటి హబ్ గా తయారు చేయడం కాకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ,అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించి,నిర్మాణాలు చేపడుతూ రాష్ట్రానికి దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు.తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం,పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తున్న టిడిపి నాయకులు,కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ బాబు ఇప్పటికే ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడమే కాకుండా గ్రామస్థాయి నుండి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తిస్తూ పార్టీని మరింత ముందుకెళ్లే ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలో ఎక్కడ ఏ కార్యకర్తకు కష్టం కలిగిలినా మీ వెంట నేనున్నానంటూ నారా లోకేష్ బాబు ప్రతి టిడిపి కార్యకర్తకు భరోసా కల్పిస్తున్నారని కొనియాడారు.గ్రామస్థాయి నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నేతలు గీతమ్మ,నాగేశ్వర,రెడ్డిగఫార్,అశోక్ కుమార్ రెడ్డి,రవీంద్రారెడ్డి,రమణారెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## దూరదర్శిని కలిపింది ఇద్దరిని సినిమాను ఆదరించండి

- లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి మే 14:–**ఒక సామాన్య కుటుంబం నుండి హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం దూరదర్శిని కలిపింది ఇద్దరిని సినిమాను ఆదరించండనీ లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్ తెలిపారు ఈ సినిమా నేడు తెరపైకి ఎక్కనుందనీసువిక్షిత్ బొజ్జా,గీతిక రతన్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం అని ఈ సందర్భంగా వారాహి బ్యానర్ పై కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో “దూరదర్శిని.. కలిపింది ఇద్దరిని“ అనేది 1990ల నేపథ్యంలో సాగే ఒక తెలుగు పీరియాడిక్ ప్రేమకథా చిత్రం అని అన్నారు.మన అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం బోరెడ్డిగారి పల్లె గ్రామానికి చెందిన ఒక సామాన్య కుటుంబం నుండి ఒక సినిహీరోగా మంచి కథతో వస్తున్నటువంటి మనమంతా ఆదరించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఇప్పటికే మన ప్రాంతం నుండి కిరణ్ అబ్బవరం సూపర్ హిట్ లు కొట్టి సీనియర్ కథానాయకులు సరసన నిలుస్తున్నారు.అదే విధంగా మన బొజ్జా సువిక్షిత్ ను ఆదరించి ప్రోత్సహించాలని ఆయన కోరారు..

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
15 -05-2026

# ఏపీ కేబినెట్ సమావేశంలో సందడి

**• మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు**



**ఉరవకొండ మన జనప్రగతి మే 14:-** అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రివర్గ సభ్యుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు సహచర మంత్రులు పయ్యావుల కేశవ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి కేశవ్‌ను శాలువాతో సత్కరించగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. పాలనాపరమైన కీలక అంశాలపై చర్చించేందుకు సమావేశమైన మంత్రులందరూ, కొద్దిసేపు తమ సహచర మంత్రి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.పాలనలో బిజీగా ఉండే కేబినెట్ సమావేశంలో ఇటువంటి ఆత్మీయ వేడుక జరగడం అక్కడి వారిలో ఉత్సాహాన్ని నింపింది.

# జిల్లాలో విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**మదనపల్లి మన జనప్రగతి మే 14:-** జిల్లాలో విద్యాభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు లక్ష్యంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లోపాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, సమగ్ర శిక్షా,స్కిల్ డెవలప్మెంట్ మరియు అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో ఈ విద్యా సంవత్సరానికి గాను “బడి పిలుస్తోంది“ కార్యక్రమానికి సంబంధించి ప్రస్తుతం విద్యార్థుల నమోదు పరంగా జిల్లా ఆరో స్థానంలో ఉన్నదని ,రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన స్థానాల్లో నిలవడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని అన్నారు. రాయచోటి, పీలేరు, మదనపల్లి, వాయల్పాడు, గాలివీడు, పుంగనూరు తదితర ఆరు మండలాల్లో నమోదు ప్రక్రియ చాలా తక్కువగా ఉందని సంబంధిత మండలాల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.జిల్లాలోని 89 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో, ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు ఇంకా మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పదో తరగతి ఫలితాల విశ్లేషణలో సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించి, వారికి ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించి అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం మొదటి నుంచే సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన వారి పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఐఈఓ రవి, డిఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి అనురాధ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నిత్యపూజకోన ఆలయ నూతన ఈఓగా జి.కొండారెడ్డి బాధ్యతల స్వీకరణ



**సిద్ధవటం మన జనప్రగతి మే 14:-** లంకమల అభయారణ్యంలో వెలసిన ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం శ్రీ నిత్యపూజేశ్వర స్వామి ఆలయ నూతన కార్యనిర్వహణాధికారి (ఈఓ) గా శ్రీ జి.కొండారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం.. ఉదయం 11:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఆయన పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు తాత్కాలిక ఈఓగా అదనపు బాధ్యతలు నిర్వహించిన శ్రీ ఎ.శ్రీధర్, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు నూతన ఈఓ కొండారెడ్డికి ఆలయ అధికారిక రికార్డులను, బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నూతన ఈఓకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందించారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం: ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి మే 14:-**జాతీయ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో పాల్గొనేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజినీరింగ్, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంచార్జి కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరం స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గత ఏడాది చేసిన తప్పులు పునరావృతం కాకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. చెత్తను వేరు చేయడం, తరలింపు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, పలు ప్రాంతాలను సుందరీకరణ చేయడంలో వెనుకబడ్డామని తెలిపారు. ముఖ్యంగా చెత్త సేకరణ కు వెళ్లే సిబ్బంది ప్రజలతో మార్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపైణ, ఫీడ్ బ్యాక్ ఇచ్చే విధానంపైన ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుధ్యం, సుందరీకరణ, మరుగుదొడ్ల నిర్వహణ, డ్రైనేజి శుభ్రం చేయడం వంటివి బాగా చేయాలని అన్నారు. ఈ సంవత్సరం ఉత్తమ స్థానం సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి. ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మేస్త్రి లు, తదితరులు పాల్గొన్నారు.

# చింతపర్తిలో ఘనంగా ‘మన చింతపర్తి ఫుడ్ బ్యాంకు’ ప్రారంభోత్సవం



**వాల్మీకిపురం మన జనప్రగతి మే 14:-** ఆకలి లేని సమాజమే లక్ష్యంగా, మానవత్వమే పరమావధిగా వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన “మన చింతపర్తి ఫుడ్ బ్యాంకు” గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. స్థానిక గాంధీ బస్ షెల్టర్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా ముఖ్య అతిథులను నిర్వాహకులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఫుడ్ బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా పేదలకు, బాటసారులకు ఆహారం, పానీయాలను పంపిణీ చేశారు.విద్యాజ్యోతి కరెస్పాండెంట్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఉన్న ఎవరైనా ఈ ఫుడ్ బ్యాంకులో భద్రపరిచిన ఆహారాన్ని స్వచ్ఛందంగా తీసుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారులు, ప్రయాణికులు ఇక్కడ ఏర్పాటు చేసిన చల్లని నీరు, మజ్జిగ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.గ్రామ సర్పంచ్ మహితా శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ.. చింతపర్తి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో భాగంగా ‘వెల్ విషర్స్ సంస్థ’ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. ఆకలితో ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ఫుడ్ బ్యాంకు అండగా నిలుస్తుందని తెలిపారు.రిటైర్డ్ టీచర్ నజీర్ మాట్లాడుతూ.. షేక్ వసీమ్, గెడి చిరంజీవి ఇద్దరూ గల్ఫ్ దేశాల్లో ఉంటూ కూడా సొంత ఊరిపై మమకారంతో, దాతల సహకారాన్ని సమీకరించి ఈ ఫుడ్ బ్యాంకును ఏర్పాటు చేయడం గర్వకారణ మని కొనియాడారు.అలాగే ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో మదనపల్లి, గుర్రంకొండ, పీలేరు ప్రాంతాల్లో మాత్రమే ఫుడ్ బ్యాంకు సేవలు అందుబాటులో ఉన్నాయని, అవి అభివృద్ధి చెందిన పట్టణాలు కావడం విశేషమని తెలిపారు. అయితే గ్రామ స్థాయిలో చింతపర్తిలో “మన చింతపర్తి ఫుడ్ బ్యాంకు” ఏర్పాటు చేయడం జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.‘మన చింతపర్తి’ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు షేక్ వసీమ్, గెడి చిరంజీవిల ఆలోచనలకు దాతల చేయూత తోడవడంతో ఈ మహత్తర కార్యక్రమం సాకారమైంది. ఈ సందర్భంగా యువనేత లంకిపల్లి మధుసూదన్ నాయుడు, ఓదేటి మణి కుమార్, హెల్పింగ్ హాండ్స్ పఠాన్ రెడ్డి బాషా (కలికిరి), దాతలు మరియు గ్రామ పెద్దలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓదేటి మణి కుమార్, కొత్తపల్లి అమ్ము సుధాకర్, మార్టిన్ సుధాకర్, ఇమామ్ ఇర్ఫాన్, లడ్డు, జిలాని, నవతేజ, భరత్, నాగార్జున పలక, మణి కార్తీక్, పంచాయతీ సిబ్బంది, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో మంచానపడ్డ బేల్దారి కార్మికుడు

**• ‘మనఊరికోసం‘ స్వచ్ఛంద సంస్థ రూ.18000 ఆర్థిక సాయం**



**సిద్ధవటం మన జనప్రగతి మే 14:-** వంండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన బేల్దారి కార్మికుడు బత్తల మెహన్ మూడు నెలల క్రితం బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు. చికిత్స కోసం కుటుంబ సభ్యులు దాదాపు రూ. 7 లక్షల వరకు అప్పులు చేసినా ఫలితం లేకపోయింది. మరింత వైద్యం చేయించడానికి ఆర్థిక శక్తి లేక, అప్పు పుట్టక మెహన్ తల్లి నడిపమ్మ, భార్య పార్వతీ కన్నీరుమున్నీరవుతున్నారు. బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ‘మనఊరికోసం‘ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మానవత్వంతో స్పందించారు. దాతల సహకారంతో రూ. 18,000 విరాళాలు సేకరించి, అందులో రూ. 5,500 విలువైన నిత్యావసర, రూ. 12,500 నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి మరికొంత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పుత్తా సుధీర్ రాయల్, సామల చెంగయ్య, టి. పెంచలయ్య, సుబ్బలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై ఆందోళన వద్దు

**• మాస్కులు ధరించి,జాగ్రత్తలు పాటించాలి**

**సిద్ధవటం మన జనప్రగతి మే 14:-** క్షయ వ్యాధి పట్ల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన జాగ్రత్తలు, సలహాలు పాటిస్తే ఈ వ్యాధి దరిదాపుల్లోకి రాదని వైద్య సిబ్బంది స్పష్టం చేశారు. సిద్ధవటం మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో గురువారం ‘ముక్త భారత్ అభియాన్‘, క్షయ వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి మాట్లాడుతూ.. క్షయ వ్యాధి సోకిన రోగులు తుమ్మినప్పుడు వచ్చే తుంపర్ల ద్వారా ఈ వైరస్ ఇతరులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, దేవాలయాలు, చర్చిలు వంటి జనసమర్థం ఉన్న ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆమె సూచించారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రజలకు ఉచితంగా ఎక్స్‌రే పరీక్షలు చేయిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.అనంతరం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ.. టిబి వ్యాధి సోకే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు వివరించారు. వ్యాధి సోకిన రోగులు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందితే క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. ప్రజలు అనవసరంగా భయపడకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, సిహెచ్‌ఓ లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు వెంకటసుబ్బయ్య, శారదా దేవి, ఆరోగ్య కార్యకర్తలు శారద, అంజనమ్మ మరియు ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు




# మండలంలో ఈదురుగాలుల బీభత్సం

**• రోడ్లపై కూలిన వృక్షాలు**



**బొమ్మనహల్ మన జనప్రగతి మే 14:-** బొమ్మనహల్ మండల పరిధిలో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా వీచిన బలమైన ఈదురుగాలులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. మండల పరిధిలోని ఉంతకల్లు క్రాస్,గ్రామాలలో భారీ వృక్షాలు నేలకొరిగి రోడ్లపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి ంది. కొన్ని చోట్ల విద్యుత్ తీగలు,స్తంభాలు దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి ంది.గాలివాన తీవ్రతకు చెట్లు విరిగి రోడ్లపై పడటంతో ప్రజలు రాకపోకలకు ఆటంకం కలిగింది, పలుగ్రామాలలో ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా కనిపిం చింది. సమాచారం అందుకున్న అధికారులు,పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే సంఘటన ప్రాంతాలకు చేరుకుని రోడ్లపై పడిన చెట్లను తొలగించే పనులు చేపట్టారు.అవసరం అయితే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఛాంబర్‌లో శాఖల పనుల్లో నిమగ్నమైన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్



**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి మే 14:-**సచివాలయంలో గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ తన ఛాంబర్‌లో రవాణా, యువజన, క్రీడాశాఖలకు సంబంధించిన శాఖ పరమైన విధుల్లో నిమగ్నమయ్యారు.శాఖల వారీగా వచ్చిన అర్జీలను స్వయంగా పరిశీలించిన మంత్రి, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుంచి అందిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం ఉండకూడదని, ప్రతి అర్జీపై సమగ్రంగా స్పందించాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## భాకరాపేటలో నిలిచిన మురుగునీరు

**- రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం**





**సిద్ధవటం మన జనప్రగతి మే 14:-** మండలంలోని భాకరాపేట గ్రామంలో కడప-చెన్నై జాతీయ రహదారి పక్కన డ్రైనేజీ పూడికతో మురుగునీరు స్తంభించిపోయింది. దీనివల్ల తీవ్ర దుర్వాసన వస్తోందని, అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్ తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ విషయమై పంచాయతీ సెక్రటరీ సుధీర్ వివరణ ఇస్తూ.. మురుగునీరు నిలిచిన మాట వాస్తవమేనని అంగీకరించారు. చిరు వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీలో వేయడం వల్లే ఈ సమస్య తలెత్తిందని ఆయన పేర్కొన్నారు. స్పెషల్ ఆఫీసర్ సహకారంతో పారిశుధ్య కార్మికులను రంగంలోకి దించి, రెండు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని ఆయన కోరారు

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి మే 14:-** నీట్ పేపర్ లీక్ ఘటనను ఖండిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జరిగిన ఈ నిరసనలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, పట్టణ నాయకులు నరేష్‌తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు.పరీక్షల పారదర్శకతను కాపాడాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు


## రవాణా రంగానికి సమన్వయంతో పనిచేయాలి

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి మే 14:-** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ బస్ ఆపరేటర్స్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సమావేశం అనంతరం ప్రెసిడెంట్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ నాని, కార్యదర్శి రాంబాబు, ట్రెజరర్ సందీప్‌తో పాటు ఇతర సభ్యులు మంత్రిని కలిసి రవాణా రంగానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. రవాణా రంగ అభివృద్ధికి ప్రభుత్వంప్రైవేట్ భాగస్వామ్యంతో సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాగే ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.

## నేడు ప్రజా దర్బార్..!



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 14:-** ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శు క్రవారం ఉదయం 10:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని, .ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కి నేరుగా తెలియజేయడానికి ఇది ఒక మంచి అవకాశం. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామని తెలియజేశారు. ప్రజా దర్బార్ నందు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని స్వయంగా కలవడానికి వచ్చే ప్రజలు వారి ఆధార్ కార్డును మరియు రేషన్ కార్డును తీసుకొనిరావల్సిందిగా కోరుచున్నామని పార్టీ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## పొదుపు మంత్రం టిడిపి మహానాడుకు వర్తించదా..?

**- చంద్రబాబుకు సూటిగా ప్రశ్నించిన తులసిరెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి మే 14:**ప్రధానమంత్రి నరేంద్ర మోఢీ వల్లిస్తున్న పొదుపు మంత్రం టిడిపి మహానాడుకు వర్తించదాని సిఎం చంద్రబాబును పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. గురువారం వేంపల్లెలో తులసిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27,28, 29 తేదీలలో నెల్లూరులో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తున్నదని తెలిపారు. మహానాడుకు 7 లక్షల మందితో నిర్వహించాలని భావిస్తున్న టిడిపి నేతలకు గాని చంద్రబాబుకు గాని ఈ మహానాడుకు చేస్తున్న ఖర్చు దుబారా అని తెలియదా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. ఒకవైపు పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించాలని ప్రధానమంత్రి మోఢీ పొదుపు మంత్రం వల్లిస్తూ ఉంటే, మరొకవైపు చంద్రబాబు, టిడిపి నాయకులు మహానాడు కోసం పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని విచ్చలవిడిగా పెంచడం భావ్యమా అని తులసి రెడ్డి అన్నారు. చంద్రబాబు, టీడీపీ నాయకులు దీనికి సమాధానం చెప్పాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## బజాజ్ ఫైనాన్స్‌లో సేల్స్ ఆఫీసర్ పోస్టులకు 86 మంది ఎంపిక

**● స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు ఆధ్వర్యంలో విజయవంతమైన నియామక ప్రక్రియ**



**తిరుపతి మన జనప్రగతి మే 14:-** స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నిర్వహించిన నియామక ప్రక్రియలో భాగంగా పలు సంస్థలో సేల్స్ ఆఫీసర్ పోస్టులకు అభ్యర్థుల ఇంటర్వ్యూలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డుల ద్వారా కౌశలం ఆన్‌లైన్ పరీక్షలు రాసి షార్ట్‌లిస్ట్ అయిన నిరుద్యోగ యువతకు తిరుపతి కలెక్టరేట్‌లోని హాల్‌లో మే 13 మరియు 14 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలకు తిరుపతి, చిత్తూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, నెల్లూరు మరియు శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన మొత్తం 102 మంది అభ్యర్థులు హాజరయ్యారు.ఇంటర్వ్యూల అనంతరం 86 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ హెచ్ఆర్ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే నియామక ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామం & స్వర్ణ వార్డు అధికారి బి. గంగా భవాని, జిల్లా స్వర్ణ గ్రామం & స్వర్ణ వార్డు కో-ఆర్డినేటర్ పి.వి. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 20న హైదరాబాద్‌లో మందుల షాపులు బంద్



**హైదరాబాద్ మన జనప్రగతి మే 14:-** ఇ-ఫార్మసీ, ధరల సమస్య, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎటువంటి నిర్దిష్టమైన విధానపరమైన చర్యలు తీసుకోకపోవడంతో ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఏఐఓసీడీ) ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా ఒక రోజు బంద్ కు పిలుపునిచ్చింది. ఏఐఓసీడీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 20వ తేదీన బంద్ కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా జరగనున్న బంద్ పై జరిగిన ప్రత్యేక సమావేశంలో చర్చించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న సభ్యులందరూ బంద్ లో పాల్గొని మందుల షాపులను మూసివేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు సంజయ్ కుమార్ మోడీ, చౌదరి, ఆనంద్ కుమార్ గౌడ్, మందా సూర్యప్రకాష్, నవనీత్ అగర్వాల్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా, డి.నాగభూషణం, ఎమ్మాడి రాములు, వై.అరవింద్ కుమార్, సతీష్ కుమార్, అరవింద్ కుమార్ అగర్వాల్, మేమత్ కుమార్, రామ్ ప్రకాష్ అగర్వాల్, శరద్ గుప్తా, కేశవ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్:ఏఐఓసీడి

**కడప మన జనప్రగతి మే 14:-** దేశవ్యాప్తంగా ఉన్న 12.40 లక్షలకుపైగా కెమిస్టులు, ఆన్లైన్ ఫార్మసీల నియంత్రణలేని కార్యకలాపాలు, అన్యాయ డిస్కౌంట్ విధానాలకు వ్యతిరేకంగా ఏకమవుతూ అక్రమ ఈ-ఫార్మసీలు, భారీ డిస్కౌంట్ల కారణంగా దాదాపు 5 కోట్ల మంది ఆధారపడిన కమ్యూనిటీ ఫార్మసీ వ్యవస్థ ప్రమాదంలో పడిందని ఆల్ ఇండియా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (ఏఐఓసీడి) మే 20వ తేదీన దేశవ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 12.40 లక్షలకుపైగా కెమిస్టులు సంబంధిత ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎజెఓసిడి ప్రజారోగ్య భద్రత పరిరక్షణ కోసం 2026 మే 20 బుధవారం ఒకరోజు దేశవ్యాప్త బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి సమర్పించిన వినతిపత్రంలో, ఫార్మాస్యూటికల్ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేస్తున్న కీలక సమస్యలపై పలు మార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని సంఘం పేర్కొంది. దీనివల్ల దేశవ్యాప్తంగా కెమిస్టుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలిపింది.పెద్ద కార్పొరేట్ సంస్థల అన్యాయ వ్యాపార పోటీలను అరికట్టేందుకు "లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్" విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏఐఓసీడి అధ్యక్షుడు జె.ఎస్. శిండే ప్రధాన కార్యదర్శి రాజీవ్ సింఘాల్ సంయుక్తంగా మాట్లాడుతూ ఇది కేవలం వ్యాపారానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు. రోగుల భద్రతకు సంబంధించిన అంశం కూడా, ఔషధ వ్యవస్థను నడిపిస్తున్న 20 లక్షల పైగా చిన్న కెమిస్టులు, వారిపై ఆధారపడిన కుటుంబాల జీవనాధారాన్ని ప్రభుత్వం పరిరక్షించాలని కోరుతున్నామన్నారు. కావున మే 20 తేదీన జరుగు మెడికల్ షాపుల బంద్ కు అందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నరసింహమూర్తి,గౌరవ అధ్యక్షులు చంద్ర శేఖర్, సెక్రటరీ వెంకటేశ్వర్లు, ట్రెజరీ సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశవరెడ్డి, ప్రొద్దుటూరు జోన్ సెక్రటరీ సుబ్బారావు, పులివెందుల జోన్ సెక్రటరీ దినేష్ కుమార్, కడప జోన్ సెక్రటరీ సుబ్బారావు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చెయ్యాలి

**● సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నీలకంఠేశ్వర యాదవ్**



**రాజాం, మన జనప్రగతి మే 14:-** వైద్య, విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (ఎన్ఇఇటి - నీట్) ప్రశ్నాపత్రాలు రక్షించలేని మోడీ ప్రభుత్వానికి దేశాన్ని పరిపాలించే అర్హత లేదని సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఎలక్షన్ కమిషన్ భ్రష్టు పట్టించారు. న్యాయ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. అమెరికాకి లొంగిపోయి విదేశాంగ విధానాన్ని భ్రష్టు పట్టించారు.. ధరలను పెంచి ప్రజల జీవితాలను భ్రష్టు పట్టిస్తున్నారు. దేశంలో వనరులన్నీ కార్పొరేట్లకు దోచిపెట్టి దేశాన్ని నాశనం చేస్తున్నారు. దేశ ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడే వైద్య విద్యలో నీట్ పేపర్ లీకేజీ కావడం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమని దేశ ప్రజల ఆరోగ్యం విద్య ప్రమాదంలో పడుతుందని అన్నారు నీట్ పరీక్షలు వికేంద్రీకరణ చేసి పనికిమాలిన ఎన్ టి ఏ ను రద్దుచేసి ప్రభుత్వ నడపాలని డిమాండ్ చేశారు 22 లక్షల మంది నీట్ పరీక్షలకు లక్షల రూపాయల ఖర్చు పెట్టి కోచింగ్ తీసుకొని వైద్యవిద్యను అభ్యసించాలనే విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని అన్నారు. కేంద్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..: చమర్తి జగన్ మోహన్ రాజు






**రాజంపేట మన జనప్రగతి మే 14:-** మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు.గురువారం రాజంపేట పట్టణంలోని జానీ బాషాపురం 12వ వార్డులో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం వీధి బాట" కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో పేరుకుపోయిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన చమర్తి జగన్ మోహన్ రాజు, డ్రైనేజ్, వీధి దీపాలు, త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సమస్యలపై వివరాలు తెలుసుకుని వెంటనే పరిష్కారం కల్పించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.తదనంతరం స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో మున్సిపల్ 28, 29, 01 వార్డుల సచివాలయ సిబ్బందితో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకూడదని, ప్రతి అర్హుడికి లబ్ధి చేరేలా కృషి చేయాలని ఆయన సూచించారు.హౌసింగ్‌కు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించాలని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో గుల్జార్ భాష, డా. సి. సుధాకర్, ఇడిమడకల కుమార్, దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మీసాల వెంకటసుబ్బయ్య, గుగ్గిళ్ల చంద్రమౌళి, రాజేష్, జానీ భాష, సంజీవరావు, ఎస్కే కరీం, డా. నవీన్ కుమార్, దగ్గుబాటి వెంకటేశ్వర్లు, మహమ్మద్ అలీ, షేక్ పీరు సాహెబ్, అంజిబాబు ఆచారి, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1 లక్ష వరకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్

**● తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తుల స్వీకరణ**




**హైదరాబాద్ మన జనప్రగతి మే 14:-** నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా 10వ్త పాస్, ఇంటర్, ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా మార్క్స్ / గ్రేడింగ్ ఆధారంగా రూ. 1 లక్ష వరకు స్కాలర్‌షిప్ కు ఎంపిక చేయడం జరుగుతుందని హైదరాబాద్, పంజాగుట్ట లోని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్ మరియు బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్, వెబ్ డిజైన్ 100 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులకు ఆన్‌లైన్‌లో శిక్షణ, ఈ ప్రోగ్రామ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ్త పాస్, ఇంటర్ , ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి కంప్యూటర్ ఎడ్యుకేషన్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది 100 కు పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సులు ఆన్లైన్ లో నేర్చుకునేందుకు 1 లక్ష వరకు కోర్సు ఫీజు లో రాయితీ కల్పిస్తారు. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు కేంద్ర ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేం దుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పాస్, ఇంటర్, ఇంజినీరింగ్ , డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యా ర్థులు ఈ క్రింద తెలిపిన వెబ్సైటు లో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవలెను. ఆన్లైన్ లో అప్లై చేసుకు నేందుకు వెబ్సైటు:www.nationalskillacademy.in కాంటాక్ట్ ఫోన్ నెంబర్: 9505800050

## జీలుగుతో భూమి సారవంతం

**● మండలానికి 50 క్వింటాళ్ల విత్తనాలు కేటాయింపు**

**● రేపటి నుంచి రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ**

**● మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు**



**వీరబల్లి మన జనప్రగతి మే 14:-** జీలగ పంటను పచ్చి ఎరువుగా ఉపయోగించడం వల్ల భూమి సారవంతత పెరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం కూటమి నాయకులతో కలిసి రైతులకు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ కార్బన్ శాతం మెరుగుపడి పంటలకు మంచి దిగుబడి లభిస్తుందని వ్యవసాయ నిపుణులు తెలియజేస్తున్నారన్నారు. మండలానికి 50 క్వింటాళ్ల జీలగ విత్తనాలను వ్యవసాయ శాఖ కేటాయించడం జరిగిందన్నారు 50 శాతం సబ్సిడీపై వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. పది కిలోల విత్తనాల ధర 800 రూపాయలుగా నిర్ణయించాలని చెప్పారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వై రెడ్డప్పరెడ్డి, ఏవో స్వాతి, రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగార్జున ఆచారి, సహకార సంఘం డైరెక్టర్లు నరేంద్ర గౌడ్, లక్ష్మారెడ్డి,విజయ భాస్కర్, జై చంద్ర ఈశ్వరయ్య ,నరసింహులు రైతులు పాల్గొన్నారు.

మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

15 -05-2026

## అల్మాస్పేట ఘటనలో వైసీపీ నేత అనుచరులు

- టిడిపి జోనల్ కో-ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరెడ్డి ఆరోపణ



**కడవ మన జనప్రగతి మే 14:-**రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులను చూసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు, రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు వైసిపి పన్నిన కుట్రలో భాగమే కడప నగరంలో జరిగిన అల్మాస్ పేట సంఘటన అని టిడిపి జోనల్ కో -ఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. తన నివాసంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అల్మాస్ పేట అల్లర్ల వెనుక వైసిపి నేత అంజాద్ భాష అనుచరుల పాత్ర ఉన్నట్లు తేటతెల్లమైందన్నారు.ప్రభుత్వానికి అందరూ సమానమే అని, చట్టాన్ని ఉల్లంఘిస్తే తన పని తాను చేసుకోబోతుందని ఇందులో ఎవరిని ఉ పేక్షించమని అల్మాస్ పేట ఘటనలో పాత్ర ఉన్న ప్రతి ఒక్కరిని ప్రభుత్వం శిక్షిస్తుందని పేర్కొన్నారు. ఈ సంఘటనలో బిజెపి నేతలపై కూడా కేసులు పెట్టారని తెలిపారు. ఇందులో పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశ పార్టీ తెలుగుప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై పిడి యాక్ట్ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరతామన్నారు. ప్రశాంతతకు మారుపేరైన కడపలో మత ఘర్షణలు జరిగాయంటే ఇందుకు నిర్దర్శనం అన్నారు.

## రైల్వే కోడూరులో కోల్డ్ స్టోరేజీ లేక నష్టపోతున్న రైతులు

**చిట్వేలి మన జనప్రగతి మే 14:-**రాష్ట్రంలోనే నాణ్యమైన పండ్ల దిగుబడికి పెట్టింది పేరుగా ఉన్న రైల్వే కోడూరు ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. నియోజకవర్గంలో మామిడి, అరటి, బొప్పాయి, కర్బూజ, దోస, నిమ్మ వాణిజ్య పంటలకు ప్రధాన కేంద్రం. ఇక్కడి రైతులు ఎంతో వ్యయప్రయాసలకోర్చి పంటలు పండిస్తున్నారు. మార్కెట్‌లో సరైన ధర లేనప్పుడు ఆ పంటను నిల్వ చేసుకునే సౌకర్యం లేక, వచ్చిన ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గిట్టుబాటు ధర లభించే వరకు పంటను భద్రపరుచుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ ఎంతో అవసరమని రైతులు నెత్తీ నోరు మొత్తుకుంటున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. విశాలమైన మార్కెట్ యార్డ్ కలిగిన రైల్వే కోడూరులో ఆధునిక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని గతంలో అనేకమంది రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు కానీ, అధికారంలోకి వచ్చాక ఆ మాటలు కార్యరూపం దాల్చలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు వాటిని తక్కువ ధరకు అమ్ముకోలేక నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ ఉంటే, ధర పెరిగే వరకు పంటను దాచుకనే అవకాశం ఉంటుంది.ప్రభుత్వ అధికారులు స్పందించి, రైల్వే కోడూరులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన ఆర్డీవో ఓబులేసుకు తుగ్గలి రెవెన్యూ సిబ్బంది ఘన సత్కారం



**పత్తికొండ మన జనప్రగతి మే 14:-**పత్తికొండ నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన ఓబులేసును తుగ్గలి మండల తహసిల్దార్ రవి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు.తుగ్గలి మండల ప్రజలకు సమర్థవంతమైన పరిపాలన అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అధికారులు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్, ఆర్ఐ వెంకట్ రాముడు, వీఆర్వోలు కాశీ రంగస్వామి, నాగేంద్ర, సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో ఓబులేసు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఎస్ఎస్ మాల్‌కు రాజకీయ అండగా రూ.2.5 కోట్లు ముట్టాయి

- మాజీ ఎమ్మెల్యే రాచమల్లుపై జివి ప్రవీణ్ సంచలన ఆరోపణలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 14:-**టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు.ఎస్-ఎస్ మాల్ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యేకు దాదాపు రెండున్నర కోట్ల రూపాయలు అందినట్లు తాను చేసిన ఆరోపణ బిపిఎస్ ఫీజుల విషయంలో కాదని స్పష్టం చేశారు. మాల్ నిర్మాణ సమయంలో ఇసుక కొరత ఉన్నప్పటికీ కుందూపెన్నా వరద కాలువ పనుల ప్రాంతం నుంచి ఇసుక తెప్పించేందుకు, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు లేకపోయినా, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండానే విద్యుత్ కనెక్షన్లు మరియు ఇతర అనుమతులు మంజూరు చేయించేందుకు రాజకీయంగా అండగా నిలిచారని ఆరోపించారు. అదేవిధంగా, ఎస్ఎస్ మాల్ భూమిపై ఇప్పటికే నంద్యాల ఎస్‌బిఐలో రుణం ఉన్నప్పటికీ, స్థానిక ప్రొద్దుటూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో తిరిగి రుణం ఇప్పించేందుకు సహకరించారని పేర్కొన్నారు. ఈ అంశంపై తాను రిజర్వ్ బ్యాంక్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. మాల్ యజమానుల్లో ఒకరైన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు నంద్యాల కొండారెడ్డి ఇప్పటికైనా బిపిఎస్ డబ్బులు చెల్లించి తమ నిజాయితీని నిరూపించుకోవచ్చుకదా అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో టిడిపి కార్యకలాపాలకు దూరంగా ఉన్నవారు ఇప్పుడు తనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. “30 వేల మంది సైన్యం ఉందని చెప్పుకునే వారు, గత ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయన సోదరుడు నంద్యాల రాఘవరెడ్డిని అరెస్టు చేసినప్పుడు ఎక్కడ ఉన్నారు?” అని ప్రశ్నించారు. తన అనుచరులు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినందుకు వారిపై కేసులు నమోదు చేయించిన విషయాన్ని పార్టీ అధిష్టానానికి తెలియజేస్తానని హెచ్చరించారు.

## నేడు ఉచిత ఛాతీ ఎక్స్‌రే శిబిరం

**వేంపల్లె మన జనప్రగతి మే 14:-** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత ఛాతీ ఎక్స్‌రే శిబిరం ఏర్పాటు చేసినట్లు తాళ్లపల్లె వైద్య సిబ్బంది ఫకృద్దీన్ తెలిపారు. టిబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఫైజ్ - 1 కింద వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత ఛాతీ ఎక్స్‌రేను తీస్తున్నట్లు తెలిపారు. ఛాతీ ఎక్స్‌రే కోసం వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వెంట తెచ్చుకోవాలని కోరారు. వేంపల్లెలోని హైరిస్క్ ప్రాంతాలైన 1,3,4,5, 6,7 గ్రామ సచివాలయాల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్క రోజు మాత్రమే ఉచితం ఛాతీకి ఎక్స్‌రే తీయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇడుపులపాయి ప్రాంతంలో 16న, అలిరెడ్డిపల్లెలో 18 తేదిన ఉచిత ఛాతీ ఎక్స్‌రే శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎంసెట్ పరీక్షల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వినతి



**పత్తికొండ మన జనప్రగతి మే 14:-**పత్తికొండ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో ఇంచార్జ్ మక్బూల్ సార్, ఏవో మల్లప్పలను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి డాక్టర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు.ఈ నెల 19, 20 తేదీలలో జరగనున్న ఎంసెట్ పరీక్షల దృష్ట్యా, పరీక్షలు రాయబోయే విద్యార్థుల కోసం తెల్లవారుజామున 4:30 గంటలకు డిపో లేదా బస్టాండ్ నుండి కర్నూలు వరకు ప్రత్యేక బస్సులు నడపాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన డిపో ఇంచార్జ్ మక్బూల్ మరియు ఏవో మల్లప్ప, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సుల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు డాక్టర్ రామ్మోహన్, మద్దికేర మండల బిజెపి అధ్యక్షుడు శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శాంతికి కట్టుబడి ఉన్నాం

- జిల్లా అధికారులు చెప్పిన విధంగా నడుచుకుంటున్నాం
- బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్




**కడప మన జనప్రగతి మే 14:-**ఈ మధ్య కాలం లో ఆల్మస్ పేట సర్కిల్ లో రెండు మతాల మధ్య గొడవలు జరిగాయి. ఆ ఘర్షణలకు నాకు ఎటువంటి సంబంధం లేదు, ఆ ఘర్షన్లో కోసం సిఐ నా సెల్ ఫోన్ తీసుకొని ఇవ్వలేదని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా కడప నగరం వై జంక్షన్ లో తన కార్యాలయంలో మీడియా ఆయన సమావేశంలో మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ లో అధికారులు చెప్పిన విధంగా స్వచ్ఛందంగా బ్యానర్లు తొలగించడం జరిగిందన్నారు.హనుమాన్ జయంతి రోజు ఎటువంటి ర్యాలీ చేయలేదన్నారు.12 వ తేదీ హనుమాన్ జయంతి రోజున ఆల్మస్ పేట సర్కిల్ వద్ద టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు నన్ను స్టేషన్ కు తరలించారన్నారు.తెల్లవారుజామున నుంచి రాత్రి వరకు స్టేషన్ లో ఉంచారన్నారు.వారు అడిగిన ప్రతి విషయానికి సమాధానం చెప్పానన్నారు.బీజేపీ రాష్ట్ర పెద్దలు చెప్పిన అనంతరం నన్ను స్టేషన్ నుంచి పంపించారన్నారు.నాకు సంబంధించిన సెల్ ఫోన్ ఇప్పటివరకు టూ టౌన్ స్టేషన్ లోనే ఉంది.నా మొబైల్ లాక్ పాస్ వర్డ్ కూడా పోలీసులకు చెప్పడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు సిఐ నా మొబైల్ ఇవ్వకుండా నా వ్యక్తిగత సమాచారం సేకరిస్తున్నారు.నా మొబైల్ చెక్ చేసుకోవాలని టూ టౌన్ సిఐ కూడా చెప్పడం జరిగింది.నేను మత విద్వేషాలు ఎక్కడా రెచ్చగొట్టలేదన్నారు.నేను ఒక హిందువుగా ఆలయానికి వెళ్ళాను.ఏ సమయం లో నైనా విచారణకు సహకరిస్తున్నానన్నారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి,ఆల్మస్ పేట సర్కిల్ లో జరిగిన అల్లర్లలో నా ప్రమేయం ఏంటో సీసీ ఫ్టేజ్ లలో చెక్ చేసి చూడాలన్నారు. నా మొబైల్ నుంచి అందరికి కాల్స్ చేస్తున్నారు.పోలీసుల విచారణ కు ఎప్పుడైనా హాజరు కావడానికి సిద్ధంగా ఉన్నానన్నారు.పీస్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు చెప్పిన విధంగా నడుచుకుంటున్నానన్నారు.టూ టౌన్ సిఐ మొబైల్ గురుంచి అడిగితె చాలా వ్యంగ్యశీగా మాట్లాడుతున్నారు.తక్షణమే అధికారులు స్పందించి నా సెల్ ఫోను ఇప్పించగలరని కోరారు.

## టీడీపీ మండల నూతన అధ్యక్షుడిగా కురుబ మల్లెన్న ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకారానికి భారీ ఎత్తున తరలివచ్చిన తెదేపా శ్రేణులు,మహిళలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ అంబిక,ఎమ్మెల్యే కాలవ





**బొమ్మనహాల్ మన జన ప్రగతి మే14:-**బొమ్మణహాల్ మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు (మండల కన్వీనర్) గా ఉంతకల్లు గ్రామానికి చెందిన కురుబ మల్లెన్న(ఎంఆర్సి మల్లెన్న) ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ జెండాలతో నాయకులు,కార్యకర్తలు,మహిళలతో పెద్ద ఎత్తున కలిసి కార్యక్రమం ఉత్సాహభరితంగా వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ బీసిలు మరియు బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు,అందుకు నాయకత్వం కంటే కార్యకర్తల శ్రమే పార్టీకి బలమని అన్నారు.అదే విధంగా బొమ్మణహాల్ మండలం అన్ని గ్రామాలలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కురుబ మల్లెన్న సమర్థంగా పనిచేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.మరియు గ్రామ స్థాయి నుంచి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే కాలవ సూచించారు.ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తప్పక కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.. రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలపడేలా అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. మండల సీనియర్ నాయకులు తిమ్మరాజు, కొత్తపల్లి మల్లికార్జున,చంద్రహాస్, రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షుడు యస్.కే.శ్రీనివాసులు,ఎంపీపీ ముల్లంగి నాగమణి, నారాయణస్వామి, మాజీ మార్కెట్ డైరెక్టర్ కొత్తపల్లి మహేంద్ర, పయ్యవుల అనిల్,సోమనాథ్ గౌడ్,మల్లిడు శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, కేశవరెడ్డి,కావలి వేమన్న, యస్.జి.వన్నూరుస్వామి, సుంకన్న,వన్నూరుస్వామి,లోకేష్,కేశప్ప,హెచ్.ఆనంద్,రామస్వామి, చెన్నప్ప, సొల్లాపురంబాబు, సంగప్ప,తిప్పేస్వామి,దివాకర్,కుమార్, రవిచంద్ర,హనుమంతరాయ,రఫీ, కావలి ప్రభు,బసప్ప,రమేశ్, మరియు అభిమాన కార్యకర్తలు, యువ నాయకులు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పుచేసి ఉంటే రాజకీయాలనుంచి విరమించుకుంటా..: వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి




**కడప మన జనప్రగతి మే 14:-**జడ్పీ వైస్ చైర్మన్ గా కడప మేయర్ గా కమలాపురం ఎమ్మెల్యేగా ఎంత సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను స్థలాల విషయంలో ఒక్క సెంటు అన్యాయంగా ఆక్రమించుకుంటే రాజకీయ సన్యాసం చేస్తా అని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికలు జగన్ మేనమామ రవీంద్రారెడ్డి అని రాస్తున్నారు. డైరెక్టా నా పేరే రాయండి. నేను తప్పు చేసి ఉంటే మీరు నిరూపించండి నేను రాజకీయాలనుంచి తప్పుకుంటాను. నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు వేస్తానని అన్నారు. నేనే కాదు నాతోపాటు నలుగురం కలిసి 25 ఎకరాలు ఒరిజినల్ పట్టా భూమిని కొన్నాము. అందరికీ షేర్లు ఉన్నాయి. కానీ అమ్మిన వారిలో వారికి తేడాలు రావడంతో కోర్టులో కేసు ఉంది కాబట్టి ఇంతవరకు అక్కడ ఎలాంటి కన్స్ట్రక్షన్ చేయలేదు. దస్తగిరి కి రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో మంచి అనుభవం మీడియేటర్ గా పనిచేయడంలో దిట్ట అమ్మడం కొనడంలో అమ్మడం కొనడంలో వ్యాపారం చేస్తుంటారు అంతేగాని ఆయనకు మాకు ఎలాంటి వివిధ లేవు అన్నారు. ఆ భూమికి డబ్బులు పెట్టి కూడా కోర్టు గౌరవించి మేము సైలెంట్ గా ఉన్నాం.మాపై గిట్టని వారు కొన్ని పత్రికలు అడ్డుపెట్టుకొని ఆధారాలు లేని రాతలు రాపిచ్చి వైఎస్ఆర్ పార్టీకి అంటగట్టడం సిగ్గుచేటని రాజకీయాలు నికార్సైన రాజకీయాలు చేయాలి తప్ప ఇలా దొంగచాటు రాజకీయాలు కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఫాకా సురేష్ కిషోర్ ప్రజలు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగిన ఏపీఈఏపీ సెట్ పరీక్షలు



**కాకినాడ మన జనప్రగతి మే 14:-**జెఎన్టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)2026 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష మూడవ రోజు గురువారం రాష్ట్రవ్యాప్తంగా, హైదరాబాద్లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్, ఉపకులపతి సిఎస్ఆర్ఆర్కె ప్రసాద్ తెలిపారు. ఉపకులపతి ప్రసాద్ ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ఎన్ మోహన్ రావుతో కలిసి సెట్ కోడ్ను విడుదల చేసి పరీక్ష నిర్వహణా తీరును పరిశీలించారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మూడవ రోజు గురువారం ఉదయం 25542 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 23797 మంది పరీక్షకు హాజరయ్యారని, 1745 మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ఎన్ మోహన్ రావు తెలిపారు. మొత్తం 93.17శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం 29305 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 27413 మంది పరీక్షకు హాజరయ్యారని, 1892 మంది గైర్హాజరు కాగా మొత్తం 93.54 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 54847 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 51210 మంది పరీక్షకు హాజరయ్యారని, 3637 మంది గైర్హాజరు కాగా 93.37 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మూడవ రోజు గురువారం ఉదయం 338 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 329 మంది పరీక్షకు హాజరయ్యారని, 9 మంది గైర్హాజరైనట్లు మోహన్ రావు తెలిపారు. మొత్తం 97.33 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం 525 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 501 మంది పరీక్షకు హాజరయ్యారని, 24 మంది గైర్హాజరు కాగా మొత్తం 95.43శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 863 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 830 మంది పరీక్షకు హాజరయ్యారని, 33 మంది గైర్హాజరు కాగా 96.18 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ మోహన్ రావు తెలిపారు.

# కడప మెగా సోలార్ పార్క్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**4వ స్థానిక ప్రాంత అభివృద్ధి కమిటీ" సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప మన జనప్రగతి మే 14 :-** కడప అల్ట్రా మెగా సోలార్ పార్క్ (1000 మెగావాట్లు) పరిధిలో స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన "4వ స్థానిక ప్రాంత అభివృద్ధి కమిటీ" సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సోలార్ పార్క్ పరిధిలో ప్రభావిత గ్రామాలు, ప్రభావితం కాని గ్రామాల అభివృద్ధికి ఇప్పటివరకు అందుబాటులోకి వచ్చిన నిధులతో చేపట్టిన పలు రకాల పనులు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంకా అదనంగా ఉన్న నిధులతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పూర్తయిన పనులకు సంబంధించిన వినియోగ ధృవపత్రాలు వెంటనే సమర్పించాలని అమలు సంస్థలను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు విడుదల చేసిన నిధులకు సంబంధించి పనుల పురోగతి, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించడం ద్వారా తదుపరి నిధుల విడుదల సులభతరం అవుతుందని చెప్పారు.మంజూరైన నిధులతో గ్రామ సచివాలయ సముదాయాల అభివృద్ధి, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, కాంపౌండ్ వాల్లు, పార్కింగ్ టైల్స్, ప్లేగ్రౌండ్ లెవలింగ్, వెటర్నరీ భవనాల అభివృద్ధి వంటి పనులను చేపట్టేందుకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే పనులను మాత్రమే ఎంపిక చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రహదారులు, తాగునీరు, గ్రామ సచివాలయాలు, కమ్యూనిటీ భవనాలు, ఆరోగ్య సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.సోలార్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలకు స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులతో సమాజానికి అవసరమయ్యే అభివృద్ధి పనుల కోసం డెవెలపర్స్ నుండి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా స్మార్ట్ కిచెన్ వ్యవస్థ కోసం 4 ఫుడ్ డెలివెరీ ట్రక్కులు, స్కిల్ డెవెలప్మెంట్ భవనాన్ని నిర్మించేందుకు ఆయా కంపెనీలు ముందుకొచ్చాయన్నారు.జమ్మలమడుగు ఎమ్మెల్యే ప్రతిపాదించిన పలు కొత్త అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కూడా సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ప్రభావిత గ్రామాలు, ప్రభావితం కాని గ్రామాల వారీగా ప్రతిపాదనలను పరిశీలించి కమిటీ ఆమోదం కోసం ఉంచినట్లు వెల్లడించారు.సోలార్ పార్క్ పరిధిలోని గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా నిధులను వినియోగిస్తామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.సోలార్ పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎస్ఈ ఎం. శివశంకర్ నాయుడు, సీనియర్ ఇంజనీర్/సివిల్ అశోక్ కుమార్, సీపీవో హజరతయ్య, సోలార్ ప్రాజెక్టు డెవలపర్స్, తదితరులు పాల్గొన్నారు.

# మైలాపురంలో గాలివాన బీభత్సం

**• ఒకరి మృతి..ఒకరికి తీవ్ర గాయాలు..20 గొర్రెలు మృతి**



**బొమ్మనహాళ్ మన జనప్రగతి మే 14:-**బొమ్మనహాళ్ మండల పరిధిలోని మైలాపురం గ్రామంలో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా వీచిన భారీ ఈదురుగాలులు గ్రామాన్ని అతలాకుతలం చేశాయి. ఉరుములు,మెరుపులతో కూడిన బలమైన గాలివాన కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గాలివాన తీవ్రతకు గ్రామంలోని అనేక విద్యుత్ స్తంభాలు నేలకొరిగి,ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బ తిన్నాయి.భారీ చెట్లు విరిగి ఇళ్లపై,రహదారులపై పడటంతో గ్రామమంతా అస్తవ్యస్తంగా మారిపోయింది.గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనలో మైలాపురం గ్రామానికి చెందిన మారెప్ప కుమారుడు హరిజన వెంకటేశులు (52), అక్కడికక్కడే మృతి చెందారు.ఈ విషాద సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకు న్నాయి.అలాగే ఈ ఘటనలో తిప్పేస్వామి కుమారుడు కురుబ శివ (26), తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన శివకు తీవ్ర గాయాలు కావటంతో వెంటనే బళ్లారి విమ్స్ హాస్పిటల్ కు తరలించారు, వెంటనే స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండల సబ్ ఇన్స్పెక్టర్ నబిరసుల్,ఏఎస్ఐ విజయకు మార్,తమ సిబ్బందితో కలిసి ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి చేరుకున్నారు,మరియు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోవడంతో పాటు రేకులు,షెడ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి.పశువుల కొట్టాలు, చిన్నచిన్న దుకాణాలు కూడా దెబ్బతిన్నాయి.విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో గ్రామం అంధకారంలో మునిగిపోయింది.ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యుల రోదనలతో కన్నీటి పర్యంతమయ్యారు,ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిం చడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. అధికారులు గ్రామాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పంపు సెట్టు మార్చి రైతులకు సాగు నీరు అందించండి

**• ఇన్‌చార్జ్ మంత్రి సవితకు మండల కన్వీనర్ వినతి**



**వేంపల్లె మన జనప్రగతి మే 14:**వేంపల్లె మండలంలోని నెలవరం తాండ సమీపంలో ఉన్న పంపు సెట్టును మాలవంకకు మార్చి రైతులకు సాగు నీటి ఇబ్బందులను తొలగించాలని జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జౌళి శాఖ మంత్రి సవితను మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. గురువారం విజయవాడలో ఉన్న జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సవితను టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజా నాయక్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మహమ్మద్ ఇనాయతుల్లా లు కలిసి పలు సమస్యలకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేశారు. వేంపల్లె మండలంలో ఉన్న ముచ్చు కొన చెరువులో నీళ్లు పుష్కలంగా ఉండే విధంగా పనులు చేపట్టాలని కోరారు. ముచ్చుకొన చెరువులో నీరు ఉంటే రైతులకు, ప్రజలకు సాగునీరు, తాగునీరుకు సంబంధించిన సమస్యలు ఉండవని తెలిపారు. ముచ్చు కొన చెరువుకు నీటి పంపింగ్ కు సంబంధించిన పంపు సెట్టు నేలవరం తాండ సమీపంలో ఉందని తెలిపారు. నీటి పంపింగ్ కు సంబంధించి నేలవరం తాండ వద్ద పంపు సెట్టు ఉండడం వలన కాలువల ద్వారా ముచ్చు కొన చెరువుకు నీరు పంపింగ్ అయ్యేందుకు కష్టంగా ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ముచ్చు కొన చెరువుకు సక్రమంగా నీరు రాక పోవడం వలన రైతులు సాగునీరు, ప్రజలకు తాగునీటి కష్టాలు ఉన్నట్లు తెలిపారు. కాబట్టి నెలవరం తాండ నుండి మాలవంక వరకు ఉన్న దాదాపు 200 మీటర్ల మేరకు పైపు లైను వేసి మాల వంక వద్ద పంపు సెట్టు పెట్టి నీటిని పంపింగ్ చేస్తే ముచ్చు కొన చెరువుకు సులువుగా నీటి సరఫరా కావడం జరుగుతుందని చెప్పారు. ముచ్చు కొన చెరువులో పుష్కలంగా నీరు ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదే విధంగా వేంపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో సిమెంట్ రోడ్డు సమస్య కూడ ఉన్నాయాని వాటికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. వేంపల్లె పంచాయతీలో ఉన్న సమస్యలను కూడ పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వేంపల్లెలోని ప్రధాన రహదారిలో జరుగుతున్న రోడ్డు పనులపై కూడ మంత్రి ఆరా తీసినట్లు రామమునిరెడ్డి తెలిపారు. అలాగే ముచ్చు కొన చెరువులో నీటి సమస్య లేకుండా చేసేందుకు పైపు లైను పనులు చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. వేంపల్లె మండ లంలోని ఆయా గ్రామాల్లో కూడ రోడ్డు పనులతో పాటు ఇతర ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి తెలిపినట్లు మండల కన్వీనర్ తెలిపారు.

# విద్యార్థుల ఉజ్జల భవిష్యత్తు కోసం గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు

**- కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్**



**చెన్నూరు మన జనప్రగతి మే 14:-**విద్యార్థుల ఉజ్జల భవిష్యత్తు కోసం గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్. దాసరి భాను ప్రకాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చెన్నూరు గ్రామపంచాయతీ పక్కన ఉన్న చెన్నూరు శాఖ గ్రంథాలయాన్ని గురువారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్ సందర్శించారు. గ్రంథాలయ లైబ్రరీన్ నాగాంజలి ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పంచతంత్ర కథలు. నీతి కథలు. పిల్లలకు ఉపయోగపడే కథల గురించి చైర్మన్ భాను ప్రకాష్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి గ్రంథాలయంలో విద్యార్థులకు చిన్న పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయ లఅభివృద్ధికి ప్రభుత్వ కట్టుబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట గజ్జల రామకృష్ణారెడ్డి . బిజెపి మండల అధ్యక్షుడు.వెంకటరామిరెడ్డి. లైబ్రరీన్. నాగాంజలి. చిన్నపిల్లలు విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# పర్లోవపేట సమస్యల పరిష్కారానికి చర్యలు

**కాకినాడ మన జనప్రగతి మే 14:-** కాకినాడ నగరంలోని 12వ డివిజన్ పరిధిలోని పర్లోవపేటలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్వివి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కమిషనర్ పర్లోవపేట ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. డివిజన్ పర్యటనకు విచ్చేసిన కమిషనర్‌కు స్థానిక టిడిపి నాయకులు తుమ్మల రమేష్, తుమ్మల కొండలరావులు స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ 4వ సర్కిల్ మస్టర్ కేంద్రాన్ని సందర్శించి పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. కార్మికుల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.తరువాత పర్లోవపేట ప్రాంతంలో పర్యటించిన కమిషనర్‌కు స్థానిక ప్రజలు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, డ్రైనేజీల శుభ్రపరిచిన తర్వాత చెత్తను రోడ్లపై వదిలేస్తున్నారని, ఆ చెత్తను త్వరగా తొలగించడం లేదని ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కమిషనర్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పర్యటనలో భాగంగా ఒక రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం ఉండటాన్ని గమనించిన కమిషనర్, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వెంటనే ఆ విద్యుత్ స్తంభాన్ని తరలించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, డీఈలు లక్ష్మీనారాయణ, ఫణీ, ప్రవీణ్ చంద్ర, ఏఈ అర్జున్, శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు, ఇన్స్పెక్టర్ ప్రసాద్‌తో పాటు స్థానిక నాయకులు గంపల లక్ష్మణరావు, దిబ్బాడ పెద్దబాబు, దేగల బాజ్జీ, పి లక్ష్మణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీకి వారికి సంబంధం లేదు: చైర్మన్ ఖాదర్బాషా



**కడప మన జనప్రగతి మే 14:-**తయ్యబ్ ముస్లిం పాలిటెక్నిక్ కాలేజీకి వారికి ఎటువంటి సంబంధం లేదని 2003 నుంచి కాలేజీ చైర్మన్ గా ఉన్నానన్నారు.కమిటీ మెంబర్లు ఉన్నారని కాలేజీ చైర్మన్ ఖాదర్బాషా అన్నారు. గురువారం సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూకాలేజీలో రెండు భాగాలు అని పేపర్లో వచ్చినది అంతా అబద్ధమని పేర్కొన్నారు.ఎవరో వచ్చి కాలేజీకి ప్రెసిడెంట్ సెక్రటరీ అనడం అది అబద్ధమని అన్నారు.కాలేజీ కి వారికి సంబంధం లేదు. వాళ్లు కాలేజీ బృందం కూడా కాదన్నారు. కాలేజీకి సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. 1999 నుంచి రికార్డులు ఉన్నాయన్నారు.1994 లో కాలేజీకి అడ్మిషన్ వచ్చినది కాలేజీ బాగా జరుగుతున్నదన్నారు .అందరూ గవర్నమెంట్ కాలేజీ పోవడం వల్ల మైనస్ వచ్చినదన్నారు.చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం నందు కాలేజీకి సంబంధించిన వేస్ట్ స్థలం ఉన్నది.కాలేజ్ డెవలప్మెంట్ కోసం అమ్మింది వాస్తమే అన్నారు. ఆ స్థలం రికార్డు కూడా మా దగ్గర ఉన్నాయన్నారు.మొదట,బీ.వీ, సుదీర్ కు అమ్మినాము. మరల సుధీర్ నా దగ్గర అంత డబ్బు లేదని వెనక్కి ఇచ్చేయమని అడిగి తీసుకున్నారన్నారు.తిరిగి ఆ స్థలాన్ని అమ్మకానికి పెట్టాం. అందరూ వచ్చినారు. మాకు పార్టీతో సంబంధం లేదు, ఎవరు డబ్బులు ఇస్తే వారికి అమ్మినాము అన్నారు.రవి రెడ్డికి అమ్మి నారు, వాళ్లకి అమ్మి నాము అనేది తప్పు, డబ్బులు ఎవరు ఇస్తే వారికి అమ్ము తామన్నారు.2018లో ప్రిన్సిపల్ సెక్రెటరీ నుంచి ఆర్డర్ కాపీ వచ్చిన తర్వాత కాలేజ్ డెవలప్మెంట్ కొరకు అమ్మినాము. పద్ధతిగా అమ్మినది వాస్తవమన్నారు.ఆ భూమి డీకేటి భూమి కాదు పట్టా భూమి అన్నారు. కమిటీలోని 12 మంది కమిటీ సభ్యులు తోటి సంతకాలతో రికార్డుల తో ,జనరల్ బాడీ లో పెట్టి, మూడు సంవత్సరాల తర్వాత కమిటీ మెంబర్స్ తో అమ్మేశామన్నారు. ఆ భూమి అమ్మిన తర్వాత వచ్చిన డబ్బు తో కాలేజీ డెవలప్ చేశామన్నారు. పోర్ట్ వాల్, స్పోర్ట్స్ రూములు క్లాస్ రూమ్ కట్టినామన్నారు.ఆయన కోర్టు నందు డిస్టిక్ రిజిస్టార్, సబ్ రిజిస్టార్ మీద కండెంట్ కోర్టు వేశాడన్నారు.ఆర్డర్ మాకే వచ్చినది వాళ్లు విత్ డ్రా అయినారన్నారు.పిల్లలకు మేము సర్వీస్ చేయాలని ఎటువంటి పార్టీలతో మాకు సంబంధం లేదన్నారు.నర్సింగ్ కాలేజ్, బీఈడీ కాలేజీలు చేయాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు.ప్రతి సంవత్సరం ఎన్నికలు జరుగుతున్నాయి. దానికి సంబంధించిన రికార్డులు ఉన్నాయన్నారు.సొసైటీ 1989లో మొదలైంది. రికార్డు అంతా మా దగ్గర ఉన్నది. కాలేజీకి వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

**- నాగముని రెడ్డి మరియు డాక్టర్ షఫీ నాయక్**



**అన్నమయ్య స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 14:-**పార్టీ గౌరవ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లిలో తెలుగుదేశం పార్టీ బలోపేత కార్యక్రమాలను ముమ్మరం చేశారు.ఇందులో భాగంగా రాజంపేట పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు నాగముని రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ నేతృత్వంలో బూత్ స్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.నారా లోకేష్ మార్గనిర్దేశంలో లక్కిరెడ్డిపల్లిలోని 16, 18, 27, 28, 32 బూత్‌లలో పార్టీ జెండా పోల్స్ మరియు దిమ్మెలను నాగముని రెడ్డి మరియు డాక్టర్ షఫీ నాయక్ ఇతర నాయకులతో కలిసి స్వయంగా పరిశీలించారు.నాగముని రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాగముని రెడ్డి తెలిపారు. కార్యకర్తల శ్రమ వృథా కాకూడదని, అందరూ ఐకమత్యంగా ఉండి లోకేష్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ మరియు ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నెముక అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు కొండవీటి సింహం, శంకర్, చిన్నప్ప రెడ్డి, క్లస్టర్ కో-కన్వీనర్ బోనాల ధనుంజయ మరియు పలువురు బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174